ఇది కావిలి పాటి విజయలక్ష్మి కథ

# పాము

**ఆ వీధి గుడిసెలోకి చిన్న చేతి సంచిపట్టుకుని బంతి పువ్వులాటి అమ్మాయి వచ్చింది.**

నారాయణ ముఖం చిట్లించింది

ఈరిగాడాపిల్లవైపు ఎగాదిగా చూశాడు.

అమ్మమ్మ సచ్చిపోయింది. రుద్ద స్వరంతో చెప్పిందా పిల్ల.

మావయ్యకాడ ఉండనే పోనావా? అంది నారాయణ.

అత్త యిట్లోదుదానిమ్మకాడికి తగి లెయ్యి' అంది. బొటబొట కన్నీరు కారుస్తు చెప్పిందాపిల్ల.

ఉండినియ్యి. మనతోపాటు బుక్కెడు గంజి. రాయేపిల్ల కూకో నీ పేరేటి? అడిగాడు ఈరిగాడు

సీతారత్నం, అందాపిల్ల పరికిణీ కుచ్చెళ్ల తోకళ్ళు తుడుచుకుంటూ

ఇదేటి? ఆడకేపోనీదాన్ని తగిలించుకుంటావేటి ఎల్లెల్లు, ఏడకో ఎల్లు పెళ్లదీ సేత్తారు పోయే సీతారత్నం అంది నారాయాణ కసిరినట్టు

నీ కూతురేగదటే! ఉండనీ అని నవ్వి మీయమ్మతోనేటి ఉండేపిల్ల అన్నాడు ఈరిగాడు.

ఈరిగాడు ఆహ్వానం అందుకోకుండా నారాయణ మాటమీద ఏ బంధువు ఇంటికోపోయివుంటె సీతారత్నం బతుకు కెలావుండేదో!

ఇంటి పనులు 'కూలి పనులు ఈరిగాడికి తనకు పుట్టిన వంట్లోన్నెత్తుకు మొయ్యటం. నిర్దాక్షిణ్యంగా సీతారత్నం చేత చేయించేది నారాయణ. కారణం ఈరిగాడు ఆ పిల్లవైపు మోజుచూపటమే. ఆమెలో ఈర్ష్య అసూయాల్లాటివి చోటుకుని తాను ఆ పిల్లకు తల్లిననేమాటే మరిచిపోయింది. ఈరిగాడింట్లోలేనప్పుడు కొట్టడం, తిట్టడం చేసి సీతారత్నాన్ని కసిదీరాగాయపరిచి తృప్తిపడేది.

ఒకరోజు కనులు ఎర్రవారి, కనురెప్పలుబ్బి ఏడ్చినట్లున్న సీతారత్నా బంధువులింటికి అమ్మతల్లి పండుక్కి వెళ్లినా మొగుడుపోయిన నారాయణని చూశాడు. బొద్దుగా దరుగా బాగుందనుకున్నాడు.

మాటా మాటా కలిపి విచారం వ్యక్తం చేశాడు. పోయినోడురాడు ఏటీ సేత్తాం. మారుమనువులోళ్ళం మనకేటి నాతోటి ఒచ్చెయ్ అన్నాడు.

గుంటొకర్తుంది. వసేగింది నారాయణ మీ అమ్మ కాడొగ్గెయ్. ఒక్కన్ని ఏటె ఏటయ్యింది? అడిగాడు ఈరిగాడు.

అమ్మకొడతాది తిడతాది నాన్న! చెప్పేసింది

ఎంతకాలమయ్యో ఓర్చుకుంటూన్న సీతారత్నం.

నారాయణ జుట్టుపట్టి ముందుకు వంచి వీపుమీద శక్తికొద్దీ నాలుగు గుద్దులు పిడికిలితో వేశాడు ఈరిగాడు. నీ కడుపుని పుట్టినకూతురు మీద కనికరం నేదునంజా తంతానన్నాపటే అన్నాడు ఈరిగాడు తన పని అయిపోయినట్టు నారాయణని వదిలి వెనక్కితోసి.

నచ్చినాన్నో ఎదవ ఎంతదెబ్బ గొట్టి

నావు ఎన్నిరిగిపోయింది. ఓలిముండా నా కొంపకి అగ్గెటడానికి వచ్చినావంటె అని సీతారత్నం మీద వురకబోతున్న నారాయణ మీదికి వెయ్యత్తాడు ఈరిగాడు.

పిల్లిలా వొదిగి ముడుచుకు పోయింది భయంగా నారాయణ.

బుట్టలా దుబ్బుజుట్టుగా గండు ముఖం ఎర్రని జీరయి తేరిన గుండ్రని కనులు, జబ్బలు కండలు తిరిగి వస్తాదులా వుంటాడు ఈరిగాడు. వాడికి చుట్టాలున్నారా ఉళ్ళో. నారాయణ మొ

గుడుపోయిన కొత్తలో ఆ ఊరు పరిష్కారం చెప్పేశాడు ఈరిగాడు.

నువ్వేటి సేస్తుంటావు? అడిగింది నారాయణ

కొండే పోరంకూటికి గుడ్డకి లోటు రానీను పె, నేను నాదారోళ్లను కున్నావేటి? అన్నాడు ఈరిగాడు

పిల్ల ఉన్నదేటి? అడిగింది నారాయణ.

నేదు. ఒగ్గేసేను అన్నాడు ఈరిగాడు.

పిల్లలున్నారేటి? నారాయణ ప్రశ్న.

నేదు, అది మరోడితో నెగిసి పోయింది. కాని వత్తావా? రావా? సెప్పు అన్నాడు ఈరిగాడు ఖచ్చితంగా.

ఒచ్చిత్తాన్లె అంది నారాయణ.

నాలగేళ్ళకాపురం తర్వాత నారాయణ కి కొడుకుపుట్టాడు సాఫీగా సాగిపోతున్న ఆ ఇంట్లోకి అన్నం పెట్టేవాళ్ళు లేక. అందరూ నీ అమ్మ కెడికి పోయే అంటే నారాయణ దగ్గర కొచ్చేసింది సీతారత్నం.

* * * *

'మా బొట్టె పెద్దర్ని బోలింది అచ్చింతా లెయ్యండి' అని పరిచయస్తు



లందర్నీ పిలిపించిందోరోజు నారాయణ. సంబరపడిపోయి సంబరాలన్నీ తెచ్చి వేడుక ఘనంగా చేయించాడు ఈరిగాడు.

కొన్నిరోజులు గడిచాక ఈరిగాడి

బుద్దెరిగిన నారాయణ మనువు మూడు ఎవడికో ఇచ్చేద్దారి అని ఈరిగాణ్ణే తొందర చేసేది. నీకేటి బరువు నాను కదా పోసిత్తన్ను అని గసిరేవాడు ఈరిగాడు. ఓనాటి అర్ధరాత్రి సీతారత్నం పక్కన చోటుచేసుకున్నాడు.

'నాన్న నన్నొగ్గియి.
తప్పు' సీతారత్నం గొంతు.
'ఏటి తప్పు నాకు
పుట్టినావేటి నోరు ముయ్యి సంపీగల్ను' ఈరిగాడు.



ఈ మాటలు విన్న నారాయణ వాడి దగ్గర కెళ్ళి ఏ్మిటా ఎదవపని అని నోరు వెయ్యిపోయింది.

పతివ్రతా కబుర్లు సెప్పక ఒల్లకో ఎల్లు తలుపెయ్యి అన్నాడు. వాడేమిటో వాడి కోపమెలాటిదో తెలిసిన నారాయణ వాడు చెప్పినట్టే తలుపేసింది.

సీతారత్నాన్ని తిట్టి మెటికలు విరిచింది.

బంతిపువ్వులాటి సీతారత్నం తెల్లారే సరికి వడలి వంకాయిలా అయిపోయింది.

సీతారత్నానికి మంచి లంగాలూ వోణీలూ కొంటున్నాడు ఈరిగాడు. సీతారత్నం రామకోవెల దగ్గర పంతులు గారుచెప్పే హరికథలు వింటుంది. కార్తీక స్నానాలు చేస్తుంది. నన్నెందుకిలా పుట్టించావు దేవుడా? అని ఏడుస్తుంది ఏకాంతంలో. పేరుంటది దానికి పెళ్లి సెయ్యి అని నారాయణ పణిగేది. నారాయణ పన భరించలేక సీతారత్నానికి వెయ్యి రూపాయల ఖర్చుతో మనువు కుదిర్చి మైకు బ్యాండు మేళం పెట్టి పెళ్ళి చేశాడు ఈరిగాడు.

వాచీ, రేడియో, ఉంగరం, మంచం అన్నీ ఓటోటి. ఇత్తాను కాని అమ్మిని పంపించి నాల్రోజులుంచుతూ ఉండాలి' అని చెప్పాడు ఈరిగాడు అల్లుడు అప్పారావుకి.

అలాగెలే మావా? అన్నాడు అప్పారావు. ముచ్చటగా మూడు నెలలు గడిచాయి.

* * * *

ఉదయం పట్టపగలు ఈరిగాడి ఇంటి చుట్టూ జనం గుసగుసలు. ఎంత పనిచేశావే నాయాల్ల. నా సవితి గుండెల బాదుకుంటూ నారాయణ ఏడుపు. బుట్టలాటి జుట్టు పీక్కుంటూ ఈరిగాడు ఏడుపు. నాకు పేరు నిలనేదు అంటూ.

ఏడవ లేక దూలానికి వేలాడే సీతారత్నాన్ని చూసిన అప్పారావు దిక్కు చచ్చి పోయాడు పోలీసులు పట్టుకుంటారని.

పక్షపాతం లేకుండా ముగ్గురికీ వడ్డించారు పోలీసులు. ముడుపులు ముట్టాక వదిలేశారు.

కాని సీతారత్నం తానే ఉరేసుకుందా లేక ఎవరన్నా ఉరేసి చంపేరా? అన్న నిజం సందిగ్ధంలోనే ఉండి పోయింది. ఆ వీధి వారికి మిగిలింది అయ్యో పాపం అనుకోవడమే. ●